01ATP12_01ATP12.qxd 12-07-2025 PM 10:46 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 13 జూలై 2025 | పేజీలు : 04


# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

- యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ
- యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్ తదితరులు



కార్యక్రమానికి హాజరైన నిరుద్యోగ యువత తదితరులు

**అనంతపురం, జూలై 12 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం పార్లమెంట్ సభ్యులు ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్, నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని శనివారం పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్.కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగులను ఆదుకునే విధంగా అనేక పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని భావించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో యువతను అనేక విధాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు స్ఫూర్తిగా భవిష్యత్తులో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకొని వాటి అమలుకు కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఈ జాబ్ మేళాకు సంబంధించి ఆన్లైన్ ద్వారా సుమారు 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 2000 దాకా వచ్చిన అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2009 సం" లో అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు అంబికా ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు విద్యా, క్రీడాభివృద్ధి, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది దాకా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు అంబికా ఫౌండేషన్ ద్వారా కల్పించామని, ఈరోజు రెండవ దశలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అంబికా ఫౌండేషన్ దినదినాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వారందరికీ ఎంపి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళాలో వందలాదిమంది నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థిక ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దాదాపు 25 పైగా వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధుల సహకారంతో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. యువతకు తమవంతుగా ప్రోత్సహిస్తున్న అంబికా ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపే విధంగా స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఇందులో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వాటి అమలుకు కృషి చేస్తున్నదని తెలిపారు. అనంత పురం, శ్రీ సత్య సాయి జిల్లాలతోపాటు చిత్తూరు, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి మెగా జాబ్ మేళాలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ

మిగతా 3లో...

# రాజకీయ భేదాలకు అతీతంగా సంక్షేమం అందిస్తాం...!

- వైద్యం, విద్య, ఉద్యోగం ప్రతి ఒక్కరికి చేరాలన్నదే మా ఆరాటం...! - ధర్మవరంలో పాదయాత్ర నిర్వహించిన మంత్రి సత్య కుమార్ యాదవ్




పాదయాత్రలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధు

**ధర్మవరం, జూలై 12(ప్రభాతవార్త)**

ధర్మవరంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేపట్టిన పాద యాత్ర రెండో రోజు నిర్వహించారు. 18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమై 19వ వార్డు ఇందిరా నగర్, 20వ వార్డు పీఆర్టీ వీధి వరకు సాగింది.గడప గడపకీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, అధికారులతో కలిసి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,

మిగతా 3లో...

# పి.వి.నరసింహారావు సేవలు చిరస్మరణీయం

- పీ.వీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు కుమార్తె సౌరబివాణి.



పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, సౌరబివాణ



పాఠశాలను సందర్శిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్ జూలై 12 ప్రభాతవార్త**

దేశానికి మాజీ ప్రధాని పీ,వీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు కుమార్తె సౌరబివాణిలు అన్నారు. శనివారం పరిగి మండలం కొడిగెనహళ్లి ఏపీఆర్జేసీ పాఠశాలలో పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు కుమార్తె సౌరబివాణిలు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక సంస్కరణకర్త మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల స్థాపకర్త భారత మాజీ ప్రధాని భారతరత్న పి,వి నరసింహారావు విగ్రహావిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు, మేమంతా ఇదే పాఠశాలలో చదువుకొని ఇంతటి స్థాయికి వచ్చామని, 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ విద్యాలయాల్లో మాలాంటి వాళ్ళు ఎంతో మంది జీవితాలు పాఠశాలలు బాగు చేశాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దేశానికి విద్యాశాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా, విదేశాంగ మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కోట్ల మంది విద్యార్థులను బాగు చేయడమే కాకుండా దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సంస్కరణల్లో భాగంగా దశ దిశను మార్చిన గొప్ప వ్యక్తి పివి నరసింహారావు అని అన్నారు.

# ఏపీ లోనే ఆదర్శంగా ఈడిగ సంఘం సేవలు

- ప్రతిభ పేద విద్యార్థులకు రూ. లక్షల్లో సాయం



కమిటీ పెద్దలు, యువ నాయకులు



**హిందూపురం జూలై 12 ప్రభాతవార్త**

ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదు.. మానవ జన్మ సార్థకం చేసుకునేందుకు దాతృత్వ సేవలతో ఆంధ్రప్రదేశ్ లోనే ఆదర్శంగా నిలిచారు హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు. నేటికీ సమాజంలో వెనుకబడిన ఈడిగ కులస్తులకు మంచి గుర్తింపు వచ్చేలా యువతను ప్రోత్సహించాలని వారంతా ఏకమై నడుం బిగించారు. వివరాల్లోకి వెళితే.. 1988లో హిందూపురంలో ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ను ఏర్పాటు చేసి చట్టబద్ధంగా రిజిస్టర్ చేశారు. ఒకనాడు బెంగళూరులో సంఘం సీనియర్ నాయకులు ఆదిమూర్తి, రామకృష్ణప్ప విద్యనభ్యసించే సమయంలో ఆర్థికంగా ఎన్నో కష్టాలను అనుభవించారు. తాము పడిన బాధలు భవిష్యత్తులో ఎవరు ఎదుర్కోరాదని భావించి విద్యార్థుల కోసం హిందూపురం ఈడిగ భవన్ లో ఉచిత హాస్టల్ ను ప్రారంభిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. వ్యవస్థాపకులు దేమకేతేపల్లి అంజినప్పతో పాటు కొట్నూరు అంజినప్ప, ఆర్పిజిటి వెంకటరమణప్ప, గోవిందపురం ఆంజనేయులు, రొద్దం చిన్నప్పయ్య, చోలేమర్రి కదిరప్ప, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే సాయినాథ్ గౌడ్ సహ కారంతో 30 మంది పేద విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించారు. నాటి నుంచి 2021 వరకు విజయవంతంగా కొనసాగింది. అయితే కోవిడ్ ఎఫెక్ట్ తర్వాత హాస్టల్ నిర్వహణ నిలిపివేశారు. ఈడిగ ఫంక్షన్ ప్యాలెస్ లో కులస్తుల శుభకార్యాలకు 50 శాతం రాయితీ అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో జి రామకృష్ణప్ప, ఆదిమూర్తి, దేమకేతపల్లి మాజీ సర్పంచ్ వెంకటనారాయణ, దేవేంద్రప్ప, పుల్లారెడ్డి మొదలగు సంఘం పెద్దలు గౌడ సంక్షేమ కమిటీలో సమూలంగా మార్పులు

మిగతా 3లో...

# పట్టపగలే అంగనవాడి సెంటర్లకు తాళాలు

## పట్టించుకోని సూపర్వైజర్స్




అంగనవాడి సెంటర్లకు తాళాలు వేసిన గదులు

**కనేకల్లు జూలై 12 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి సెంట్రల్ ధార చిన్న పిల్లలకు చదువులు చెబుతూ పౌష్టికా ఆహారాన్ని అందించి ఉన్నత స్థాయికి తేవాలని ఉద్దేశంతో అంగన్వాడి పాఠశాలను నడిపిస్తుంది. కానీ కొందరు అంగన్వాడి కార్యకర్తల నిర్లక్ష్యం కారణంగా అంగనవాడి సెంటర్లను సూపర్వైజర్ చేసే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాలలకు తాళాలు వేసి ఇష్టానుసారంగా చేస్తున్నారని పలువురు ఆరోపించారు. శనివారం స్థానిక సెంటర్లను వెళ్లి చూడగా 5 సెంటర్ మరియు 10. 3. సెంటర్లు తలుపులు వేసి తాళాలు వేశారు. ఆరో సెంటర్లో ఒక పిల్లవాడు కూడా లేరు 12 ఆరు సెంటర్ల వాళ్ళు బాతాకాయ్ కొడుతూ కాలక్షేపాలు చేస్తున్నారు. కానీ వీటికి ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టికాహారం గాని వివిధ ఆహారం సామగ్రి గాని ఏమైనాడ్లని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సెంటర్ లపై ప్రతిరోజు సూపర్వైజింగ్ చేసే అధికారులు వెళ్లకపోవడం వల్లనే ఇలా ఇస్తానుసారంగా అంగనవాడి సెంటర్ నడుస్తున్నాయని తెలుస్తుంది. పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని పలువురు ఆరోపించారు. ఆరో సెంటర్లో గత డిసెంబర్ నుండి ఆయాలేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగనవాడి సెంటర్లను పర్యవేక్షణ జరిపి నాణ్యమైన చదువు ఆహారం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇదే విషాయాన్ని సిడిపిఓ నాగమణి ని వివరణ కోరగా మాధ్యమాల ద్వారా పాఠశాలలకు తాళాలు వేసిన ఫోటోలు వచ్చాయని వీటి పైన జూమ్ మీటింగ్లో మాట్లాడానని అంగన్వాడీ సెంటర్లకు సరిగా రాకపోయినా ఆహారం సరిగా అందించకపోయినా వీరికి మెమోలు అందిస్తామని ఆమె తెలిపారు.

# మోడీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం..!!

-ఆర్ఎస్ఎస్ చీఫ్ సలహా పాటించి మోడీ రిటైర్మెంట్ తీసుకోవాలి
-కూటమి ప్రభుత్వం అప్పులు తేవడంలో ముందంజలో ఉంది
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**గుంతకల్లు, జూలై 12 ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సలహా పాటించి ఆయన రిటైర్మెంట్ తీసుకుంటే బాగుంటుందని సూచించారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. తాము ఎప్పుడూ వ్యతిరేకించే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఒక్క విషయంలో మాత్రం ఏకీభవిస్తున్నామన్నారు. 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న మోడీకి రిటైర్మెంట్ కావాలని సలహా ఇవ్వడం సరైనదేనన్నారు. మోడీ పాలనలో పేదరికం, నిరుద్యోగం, రైతు సమస్యలు రెట్టింపు అయ్యాయన్నారు. నల్లధనాన్ని బయటకు తీస్తానన్న మోడీ మాట తప్పారని మండిపడ్డారు. ఆర్థిక విషయాల్లో జపాన్‌ను అధికమించామంటూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు. రాజధాని అమరావతి కోసం చంద్రబాబు 32 వేల కోట్లు అప్పు చేసి, మరో 30 వేల కోట్లు అప్పు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ ఏడాది లక్ష కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. అప్పులు చేయడంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే ముందంజలో వుందని ఎద్దేవా చేశారు. అప్పటి ప్రభుత్వంపై అప్పులపై నిప్పులు చెరిగిన చంద్రబాబు ఇప్పుడు ఎలా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పిన బాబు ఇప్పుడు ఎలా ఒప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారం వుంటే ఒకలాగా లేకుంటే మరోలాగా వ్యవహరించడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. గోదావరి బనకచెర్ల ప్రాజెక్టుకు 2 లక్షల కోట్లు అవసరమైతే కేవలం 86 వేల కోట్లతో అంచనా వేయడం దేనికి సంకేతమన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయమంటే కొత్తవి కడతామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఆగస్టు నెలలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, మహేష్, ఎస్ఎండి గౌస్, రాము రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఫోక్స్ కేసు నమోదు

**అనంతపురం రూరల్, జూలై 12 ప్రభాతవార్త**



అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం పంచాయతీ తపోవనంలో నివసించే ఓ కుటుంబంలోని 14 సంవత్సరాల గల బాలికపై పక్కింటిలో ఉన్న ఆనంద్ రెడ్డి (45) అనే పేరు వ్యక్తి అనుచిత ప్రవర్తన చేసి బాలిక వంటిపై తాకరానిచోట తాకి బాలికపై వికృత చేష్టలు చేస్తుండడం తో ఆ బాలిక ప్రతిఘటించడంతో ఆనంద్ రెడ్డి బాలికతో ఈ విషయము ఎవరికీ చెప్పకు అని బెదిరించి ఇంటి నుంచి వెళ్లిపోయాడు జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాలుగో వ పట్టణ పోలీసులు బాలికతో అనుచిత ప్రవర్తన చేసిన ఆనందరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారణ చేసి నిందితుడుపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. బాలిక తల్లిదండ్రులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి

తపోవనంలో నివసించే ఒక ఇంటిలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్యాస్ అయిపోవడంతో ఆ బాలిక గ్యాస్ అమర్చాలని పక్క ఇంటిలో గల ఆనంద రెడ్డి ని పిలవడంతో బాలిక పిలుపుమేరకు ఆనంద రెడ్డి ఇంటిలోకి పోయి గ్యాస్ సిలిండర్ అమర్చకుండా ఇంటిలో ఎవరూ లేని విషయం గమనించి బాలిక పట్ల అనుచితంగా వ్యవహరించడంతో ఆయన ప్రవర్తనను బాలిక ప్రతిఘటించడంతో ఆ విషయాన్ని గమనించిన ఆనందరెడ్డి ఇక్కడ జరిగిన విషయాలను ఎవరితో చెప్పవద్దు బాలికను బెదిరించి ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఆ బాలిక సాయంకాలం వరకు ఇంటిలోనే ఉండి సాయంకాలం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆ బాలిక తల్లిదండ్రులు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయడంతో బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఆనంద్ రెడ్డిని అరెస్టు చేసి విచారణ అనంతరం ఆయనపై పోక్స్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని నాలుగవ పట్టణ పోలీసులు తెలిపారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి



స్వామివారిని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి

**గుంతకల్లు, జూలై 12 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజ్ శ్రీనివాస్‌వర్మ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు అందచేశారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు వున్నారు.

# ప్రారంభం కాకుండానే ధ్వంసమవుతున్న నూతన సచివాలయం..!

- రూ.40 లక్షలతో నిర్మించి రెండేళ్ళవుతున్నా ప్రారంభించని దైన్యం
- తాళాలు బద్దలుకొట్టి బార్‌గా మార్చుకొంటున్న మందుబాబులు
- ఫ్లోరింగ్ టైల్స్, తలుపులు, కిటికీలలను ధ్వంసం చేస్తున్న ఆకతాయిలు
- పగలు, రాత్రి అన్న తేడా లేకుండా అసాంఘిక కార్యకలాపాలు
- అధికారులు ప్రభుత్వ ఆస్తిని కాపాడుకోవాలంటున్న స్థానిక ప్రజలు




ప్రారంభం కాకుండానే ధ్వంసమవుతున్న ఉరవకొండలోని 4వ సచివాలయ నూతన భవనం

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని లత్తవరం రోడ్డులోగల పంచాయతీ క్వార్టర్స్ సముదాయం ఆవరణంలో నూతనంగా 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 4వ సచివాలయ భవన సముదాయం ప్రారంభం కాకుండానే ధ్వంసమవుతోంది. సచివాలయ నిర్మాణం పూర్తీఅయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా ప్రారంభించకపోవడంతో అనధికారిక బార్, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి కళ్లముందరే భవనం పాడవుతోంది. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భవనాన్ని ప్రారంభించకుండా ఇంకెన్నాళ్లిలా వదిలేస్తారని ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే...

ప్రభుత్వ సేవలకు ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఉరవకొండలో 5 సచివాలయాల్లో నాలుగింటిని అద్దె భవనాల్లోనూ ఒక సచివాలయాన్ని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలోని ఒక భవనంలో ప్రారంభించింది. ఆతరువాత అన్ని సచివాలయాలకు తొలుత 35 లక్షల రూపాయలు ఆపై 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన భవనాలు మంజూరు చేయగా నిర్మాణాలు కొనసాగాయి. ఈక్రమంలోనే 4వ నూతన సచివాలయాన్ని పంచాయతీ క్వార్టర్స్ సముదాయమున్న (ప్రస్తుతం అక్కడ కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు క్వార్టర్స్ తొలగించారు) ఖాళీ ప్రదేశంలో నిర్మించారు. భవన నిర్మాణం పూర్తీఅయి రెండేళ్ళు పూర్తీ కావస్తున్నా దాన్ని ప్రారంభించకపోవడంతో భవనం ధ్వసంమవుతోంది. సచివాలయం నిర్మించిన ప్రదేశం పగలు, రాత్రి జన సంచారం తక్కువగా ఉండే నిర్మాణుష ప్రాంతం కావడంతో మందుబాబులు సచివాలయం తలుపుల తాళాలు పగులగొట్టి బార్‌గా మార్చుకున్నారు. పైగా ఫ్లోరింగ్ టైల్స్, కిటికీలు, తలుపులను



సచివాలయం తలుపులు పగులగొట్టిన దృశ్యం

ధ్వంసం చేస్తున్నారు. కుక్కలు, పశువులు, విషకీటకాలు సచివాలయాన్ని ఆవాసంగా మార్చుకున్నాయి. పగలు, రాత్రి అన్న తేడా తేడా లేకుండా అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. 40 లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన భవనం కళ్లముందరే పాడవుతున్నా అధికారులు భవనాన్ని ప్రారంభించకుండా ఇప్పటికీ సచివాలయాన్ని అద్దె భవనంలోనే నిర్వహిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. వెంటనే అధికారులు సచివాలయాన్ని స్వాధీనం చేసుకొని పిచ్చిమొక్కలతో నిండిన సచివాలయ ఆవరణాన్ని శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేకుంటే భవనం శిథిలమవుతుందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.



ఫ్లోరింగ్‌కు వేసిన టైల్స్ పగులగొట్టిన దృశ్యం

02ATP27_02ATP27.qxd 12-07-2025 PM 10:28 Page 1



## ఇల్లు దోపిడీ కేసులో నిందితుడు అరెస్ట్

### 201 గ్రాముల బంగారం స్వాధీనం

**హిందూపురం జూలై 12 ప్రభాతవార్త**



నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు

హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 26న రాత్రి 9 గంటల సమయంలో కిరికెర స్పిన్నింగ్ మిల్ వెంకటాద్రి గ్రీన్స్ లేఔట్ లో సంచలనం సృష్టించిన ఇల్లు దోపిడీ సంఘటనలో నిందితుడని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ ఇంట్లోని వారిని కత్తులతో బెదిరించి ఇల్లు దోపిడీ చేసిన కేసులో నిందితుడు ధర్మవరానికి చెందిన షేక్ కాజాపీరా (32) అరెస్టు చేశామని ఇతనిపై తొమ్మిది కేసులు ఉన్నాయని అన్నారు. గతంలో ఓ కేసులో చిక్కబళ్లాపురం జైల్లో ఉన్నప్పుడు ఉత్తర భారతదేశానికి చెందిన నలుగురు దొంగలతో ఏర్పడిన పరిచయంతో ఈ దొంగతనం చేశారని చెప్పారు. వారిని త్వరలో అరెస్టు చేస్తామని అన్నారు. షేక్ కాజా పీరా పై హిందూపురం వన్ టౌన్, టూ టౌన్, అప్గ్రేడ్ తో పాటు చిలమత్తూర్, కర్ణాటకలోని హోసకోట, అరసికేర పోలీస్ స్టేషన్లో కేసులో ఉన్నాయని చెప్పారు. నిందితుడు దగ్గర నుంచి వివిధ కేసుల్లో మొత్తం 201 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పేరు మోసిన ఈ దోపిడి దొంగ ను అరెస్ట్ చేయడంలో అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు చాకచక్యంగా వ్యవహరించారని, సీఐ తో పాటు చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్ ను అభినందించారు. ప్రెస్మీట్లో సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, కరీం పాల్గొన్నారు.




స్వాధీనం చేసుకున్న కారు, బైక్

## డాక్టర్ ఎన్.వి.కే రాయలుకు కన్నీటి వీడ్కోలు

### ముగిసిన డాక్టర్ ఎన్ వి కె రాయల్ వైద్య ప్రస్థానం

**కళ్యాణదుర్గం జూలై 12 ప్రభాతవార్త**



కీర్తిశేషులు డాక్టర్ ఎన్.వి.కె రాయలు

వైద్య వృత్తిలో సుదీర్ఘకాలం సేవలు అందించి ఎందరికో ఆరోగ్యాన్ని అందించిన డాక్టర్ ఎన్ వి కే రాయలు వైద్య ప్రస్థానం ముగిసింది. గుండెపోటుతో నిద్రలోనే చివరి శ్వాస వదిలిన డాక్టర్ రాయలు అంతిమయాత్రలో వైద్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రభుత్వడాక్టర్ గా బదలి పై కళ్యాణదుర్గం వచ్చిన డా " రాయలు 35సంవత్సరాలుగా వైద్య సేవలు అందించి, డిప్యూటీ సివిల్ సర్జన్ గా, కళ్యాణదుర్గం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా, హెప టైటస్ బి వాక్సిన్ ఉచిత క్యాంపులు, నియోజకవర్గంలో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణలో చురుకుగా పాల్గొని వైద్య వృత్తిలో ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. అనారోగ్య బాధలతో వచ్చిన రోగులకు చికిత్స తో పాటు ధైర్యం చెప్పి ఆత్మస్థైర్యాన్ని కలిగించడమే కాకుండా నవ్వుతూ నవ్విస్తూ విలక్షణమైన వైద్య సేవలు అందించి అందరివాడుగా నిలిచారు. డాక్టర్ రాయలు భౌతిక కాయానికి పలువురు వైద్యులు, రాజకీయ నాయకులు, ప్రజలు, బంధుమిత్రులు పుష్ప హారాలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతపాన్ని తెలిపారు. శనివారం ఉదయం బోరంపల్లి వద్దనున్న వ్యవసాయ తోటకు భారీ ఊరేగింపుతో వెళ్లి అంత్యక్రియలను నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మెడికల్ కాలేజీ ప్రొఫసర్ వాల్మీకి శ్రీనివాస్ కుమార్, డాక్టర్లు కరణం అశోక్, వెంకటేశులు శివప్రకాష్ లింగారెడ్డి, రాంబాబు, ఉత్తమ సోమాజిక సేవ అవార్డు గ్రహీత కిషోర్ కుమార్,జర్నలిస్ట్ లింగప్రసాద్ లు, ఓబులరాజు డాక్టర్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. డాక్టరుగానే కాకుండా లయన్స్ క్లబ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ల ద్వారా సామాజిక సేవలు కూడా అందించాలని తెలిపారు. కళ్యాణదుర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న డాక్టర్ రాయలుకు భార్య నాగరాజకుమారి, కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఉన్నారు. డాక్టర్ రాయలు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వ్యాఖ్యానించారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్,

**తాడిమర్రి జూలై 12 (ప్రభాతవార్త)**



శ్రీరామ్‌కి గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని ఆర్థికంగా ఎన్ని అడ్డంకులు ఉన్నా గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల్లో నమ్మకాన్ని విశ్వాసాన్ని నింపామని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శివంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు, కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నాసంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదనిఅన్నారు.ఇంట్లో ఎంత మంది ఉన్నారుఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల పక్షాన నిలుస్తామని అన్నారు.కొంత మంది పథకాలు అందడం లేదని చెప్పగా అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శివంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు.మరోవైపు తాడిమర్రి మండలంలోని ముఖ్య నాయకులతో శ్రీరామ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం గ్రామాల్లో ఏ విధంగా సాగుతోందని ఆరా తీశారు. బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూచిరామ్మోహన్, ధర్మవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్, కుల్లాయి రెడ్డి, రవీంద్రారెడ్డి, తి.పక్కీరారెడ్డి, ముసుగు శంకర్, కోడిదల సాయి, కొడదల రాజశేఖర్, గోనుగుంట్ల భూషణ్, జనార్ధన్ నాయుడు, మోదుగులకుంట సుధాకర్ నాయుడు తో పాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామస్తులతో పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న శ్రీరామ్

## వ్యవసాయ బోరు ధ్వంసం

**చిలమత్తూరు, జూలై 12 ప్రభాతవార్త**



వ్యవసాయ బోరును ధ్వంసం చేసిన దృశ్యం

మండలంలోని మొరంపల్లి గ్రామానికి చెందిన రైతు జి.గోపాల్ వ్యవసాయ పొలంలోని బోరును గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బోరు కేసింగ్ పైపులు కోసి, లోపల రాళ్లు వేసి పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు. ఈ ఘటన వల్ల పంటలకు నీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రైతు పోలీసులను కోరారు.

## లేపాక్షి శిల్పకళ మహాద్భుతం

### -లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె సురభి వాణీదేవి

**లేపాక్షి, జూలై 12 ప్రభాతవార్త**



పివి నరసింహారావు కుమార్తె సురభి వాణిదేవిని సత్కరిస్తున్న రామానందన్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతంగా వుందని భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె తెలంగాణ రాష్ట్ర ఎంఎల్‌సి సురభి వాణిదేవి పేర్కొన్నారు. శనివారం ఆమె లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆలయ అతిథి మర్యాదలతో స్వాగతం పలికారు. అలాగే దేవాలయం విశిష్టతను తెలుసుకొని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీదుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ఆమెను దేవాదాయ ధర్మాదాయ శాఖ తరుపున చైర్మన్ రామానందన్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకశిలా నంది వద్ద కొద్దిసేపు చైర్మన్‌తో దేవాలయ నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.

## ఈ నెల 20న లేపాక్షిలో సాంప్రదాయ కళాకారులకు పోటీలు

**లేపాక్షి, జూలై 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 20వతేదీ ఆదివారం ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కళాకారులచే పోటీలను నిర్వహిస్తున్నట్టు తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంజినప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో తెలుగు సాంప్రదాయ కళారూపాలు కనుమరుగవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ మారుమూల గ్రామాల్లో అనామకులుగా వున్న కళాకారులను గుర్తించి వారి ప్రతిభను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాలకు చెందిన కళాకారులచే పద్య, నాటక, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియచేశారు.

## వైకుంఠ సమారాధనలో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త మెట్టు

**కనేకల్లు జూలై 12 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

వైఎస్ఆర్ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీ వైకుంఠ సమారాధన కార్యక్రమంలో శనివారం రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మెట్టుగోవింద్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కనేకల్ మండలం పరిధిలోని గరుడచేడు గ్రామంలోని వైయస్ పార్టీ సీనియర్ నాయకులైన ఆలేరు గోపాలరెడ్డి ఆలేరు విజయలక్ష్మి వైకుంఠ సమారాధన కార్యక్రమాలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి , మరియు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, అనంత వెంకట్రామిరెడ్డి నాయకులు నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం పార్టీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి. మారంపల్లి మారన్న రచ్చ మర్రి హళ్లి నాగరాజు ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చినవారికి రామాయణ కావ్యాన్ని అందించారు.

## కామ్రేడ్ వెంగమ నాయుడు ఆశయాలు కొనసాగిస్తాం- సిపిఐ

### కామ్రేడ్ వెంగమానాయుడు 28వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**కళ్యాణదుర్గం, జూలై 12 ప్రభాతవార్త :**

పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్మించి, అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ వెంగమనాయుడు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. శనివారం కళ్యాణదుర్గంలోని సిపిఐ ఆఫీసులో వెంగమనాయుడు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ వెంగమనాయుడు భూస్వాములు, పెత్తందారులు కు వ్యతిరేకంగా పేద ప్రజలకు భూమి దక్కాలని అనేక పోరాటాలు చేశారన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయాలని, అనేక ఉద్యమాలు నిర్మించి ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. వ్యవసాయ కూలీల కూలి పెంపు కోసం, పేదలకు నివేశన స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. రెండుసార్లు సిపిఐ జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారని, ఫ్యాక్షన్, హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలలో పాల్గొన్న ఆయనను కొంతమంది కిరాయి హంతకులు హత్యగావించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఓంకార్ బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, సెట్టూరు మండల కార్యదర్శి జయరాములు సిపిఐ సీనియర్ నాయకులు బికే గోపాల్, రామకృష్ణ, నాయకులు ఈరన్న, రామదాసు ఏఐవైఎఫ్ నాయకులు తిలక్ మహిళా సమాఖ్య నాయకురాలు కవిత ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ గంగమ్మ నాయుడుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఈనెల 13వతేదీన గ్రామ సచివాలయ ఏఎన్ఎంలకు రికౌన్సెలింగ్

**అనంతపురం, జులై 12 (ప్రభాత వార్త)**

ఉమ్మడి జిల్లాలో వివిధ గ్రామ సచివాలయాలలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారికి గత 30వ తేదీన జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి తిరిగి రికౌన్సెలింగ్ ఆదివారం (13/07/2025) ఉదయం నుంచి సచివాలయ ఏఎన్ఎంలకు ఆన్ లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి వారి సీనియారిటీ ప్రకారం స్థానాలను వారు కోరుకొనే సచివాలయాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న సచివాలయ ఏఎన్ఎంలు ఆయా పరిధిలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానిక డాక్టర్స్ తో పాటుగా ఆన్ లైన్ లో కౌన్సిలింగ్ కు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి 15 కుటుంబాలు...



వైకాపా పార్టీ నాయకులకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు,

**మడకశిర టౌన్ జూలై 12 ప్రభాతవార్త,**

మడకశిర నియోజకవర్గం, రోళ్ల మండలంలోని వైసీపీ పార్టీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీలోచేరాయి.శనివారం ఎమ్మెల్యేఎం.ఎస్.రాజు నేతృత్వంలో వైసీపీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే వైకాపా పార్టీని వీటి టిడిపిలోకి వచ్చిన వారికి పసుపు కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై, కూటమి ప్రభుత్వంలో కొనసాగాలనే ఉద్దేశంతో తాము టీడీపీలో చేరినట్లు పార్టీలో చేరిన కుటుంబాలు పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం చూసి, ఒక సమర్థవంతమైన నాయకుడి అడుగులో అడుగు వేయాలని తమలో మార్పు వచ్చిందని, తెలుగుదేశంపార్టీకి విధేయత కలిగి పనిచేస్తామని ఎమ్మెల్యేకు పార్టీలోచేరిన వారుతెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: ముఖ్యమంత్రి చంద్రబాబుగారు గత ఐదేళ్లలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధికి దూరమైన గ్రామాలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ప్రధానిమోదీ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఈ పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరారు. తెలుగుదేశంపార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రోళ్ల మండలం కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, రోళ్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన తెదేపా నాయకులు

**రొద్దం. జులై 12 ప్రభాతవార్త.**



మాజీ సర్పంచును పరామర్శిస్తున్న తెదేపా నాయకుడు మాధవ నాయుడు

మండల పరిధిలోని లోచర్ల పంచాయతీ మాజీ సర్పంచ్ హనుమంతరాయుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా తెదేపా నాయకులు తన స్వగ్రామం కంచి సముద్రం గ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా తెదేపా నాయకులు అతని ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకుని ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అధైర్య పడకూడదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు టైలర్ ఆంజనేయులు మురళి రామాంజనేయులు ముత్యాలప్ప సిద్దన్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మల్లప్ప గారి కేశవరెడ్డిని పరామర్శించిన పరిటాల శ్రీరామ్

**తాడిమర్రి జూలై 12 (ప్రభాతవార్త)**



కేశవరెడ్డి పరామర్శిస్తున్న పరిటాల శ్రీరామ్

ఇటీవల గుండె పోటుకు గురై అస్వస్థతతో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మల్లప్ప గారి కేశవరెడ్డిని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. శనివారం శివంపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరైన పరిటాల శ్రీరామ్ కార్యక్రమం ముగిసిన వెంటనే మల్లప్ప గారి కేశవరెడ్డి ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హాజరయ్యారు.

## శ్రీ ఆంజనేయస్వామి, దుర్గమ్మ దేవాలయాల్లో జలధి పూజ

**బెలుగుప్ప, జులై 12 ప్రభాతవార్త**





ప్రత్యేక పూజలు అందుకుంటున్న ఆంజినేయస్వామి, దుర్గమ్మలు

మండల పరిధిలోని దుద్దకుంట గ్రామంలో ఘనంగా జలది పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసం పురస్కరించుకుని శ్రీ ఆంజనేయ స్వామి, దుగ్గెమ్మ దేవాలయంలో జలధి పూజ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అని పూజా కార్యక్రమాలలోభాగంగా పెన్నానది పరివాహక వద్ద గంగపూజ నిర్వహించి కళశాలతో నీటిని తీసుకువచ్చి గ్రామంలోని దేవాలయాల్లో మూలవిరాట్‌కు పూజలునిర్వహించారు. అనంతరం పూజారులకు పూనకంపుని రైతులకు పంటలదిగబడులగురించి తెలిపారు. ఈసంవత్సరం వర్షాలు బాగాపడతాయని, పంటలుదిగబడికి అనుకూలమైన ఖరీఫ్, రబీ రెండు పంటలు అనుకూలమని ఈ సంవత్సరం రైతులకు పంటలు శనగలు నాలుగుభాగాలు, కందులుమూడుభాగాలు,మిరుప మూడు భాగాలు పండుతాయి అని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం

### -స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**



లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ శుద్ధ విదియ శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి గా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఉరి వేసుకొని వ్యాపారి ఆత్మహత్య

### -ఆర్థిక ఇబ్బందులే కారణమంటున్న కుటుంబం

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన హాజరతయ్య



హాజరతయ్య (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ పట్టణానికి చెందిన నెహ్రూనగర్‌లో నివాసముండే సిమెంటుతో గృహోపకరణాలు తయారుచేసే వ్యాపారి కుమ్మరి హాజరతయ్య (55) శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం స్థానిక అనంతపురం–బళ్లారి బైపాస్ రోడ్డు పక్కనగల తన దుకాణంలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...నెల్లూరుకు చెందిన కుమ్మరి హాజరతయ్య కుటుంబం కొన్ని పదుల సంవత్సరాల క్రితం ఉరవకొండకు వచ్చి ఇక్కడే స్థిరపడినట్లు సమాచారం. సిమెంటుతో వివిధ రకాల గృహోపకరణాలు తయారుచేసి విక్రయించే వ్యాపారం చేస్తూ వస్తున్నారు. ఈక్రమంలోనే శనివారం ఉదయం హాజరతయ్య ఇంటి నుంచి బైపాస్ రోడ్డు పక్కనగల దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికు తరలించగా పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇటీవలి కాలంలో ఆర్థిక ఇబ్బందులు అధికం కావడం, కుమారులు చదువుకున్నా ఉద్యోగాలు రాక ప్రయోజకులు కాలేదని ఆయన మదనపడేవాడని ఆ మనోవేధనే ఆత్మహత్యకు పురిగొల్పినట్లు తెలుస్తోంది. మృతునికి భార్య రాజమ్మ, ముగ్గురు కొడుకులు అశోక్ (వివాహితుడు), పెద్ద హాజరతయ్య, చిన్న హాజరతయ్య, కుమార్తె హాజరతమ్మ (వివాహితురాలు) ఉన్నారు. పోలీసులు భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## అతివేగం కు నిండు ప్రాణం బలి



రోడ్డు ప్రమాదంలో మరణించిన డ్రైవర్ అనిల్ (29)

**డి. హిరెహళ్ జులై 12 ప్రభాతవార్త**

అతివేగంకు శనివారం తెల్లవారుజామున ఒకనిండుప్రాణం బలి కావడంతో ఆ కుటుంబంను పోషిస్తున్న వ్యక్తిని కోల్పోయింది. ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి అందించిన వివరాల మేరకు బీజాపూర్ జిల్లా తాళ్లపూడి గ్రామానికి చెందిన అనిల్ (29) కారు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తూ కుటుంబంను పోషించుకునే వారిని తెలిపారు. ఈ నేపథ్యంలో మృతుడు శుక్రవారం రాత్రి తన స్వగ్రామం నుండి కారు డ్రైవింగ్ నిమిత్తం బెంగళూరుకు తన మేనల్లుడు శ్రావణ కుమార్, స్నేహితుడైన నింగన్నతో కలిసి బెంగళూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదం సంభవించిందన్నారు. రోడ్డు ప్రమాదం డి. హీరేహళ్ గ్రామసమీపంలో జరిగిందని అతివేగంగా వస్తూ కారు అదుపుతప్పి రోడ్ ప్రక్కన ఉన్న మట్టి కుప్పను ఎక్కించడంతో కారు బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న మృతుడు డ్రైవర్ తలకుబలమైనగాయాలు అయ్యాయన్నారు. చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించిగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారని, మృతుడి తండ్రి జ్ఞానదేవ అంబోజిమోహితే ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ చెప్పారు. కారులో మృతుడి తో పాటు ప్రయాణిస్తున్న ఇద్దరూ ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారని ఎస్సై తెలిపారు.

## కామ్రేడ్ నాగరాజు శాస్త్రికి ఘన నివాళులు

**కళ్యాణదుర్గం, జూలై 12 ప్రభాతవార్త:**



సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాజీ ఎస్టియు జిల్లాగౌరవ అధ్యక్షులు ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నాగరాజు శాస్త్రి సేవలు చిరస్మరణీయమని , అయన మృతి పార్టీకి తీరని లోటని పలువురు సిపిఐ నాయకులు నివాళులర్పించారు. శనివారం ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాజీ ఎంపీపీ గిరిజ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు గోపాల్, నరసింహులు, మండల కార్యదర్శి శివలింగప్ప కంబదూరు మండల కార్యదర్శి తిరుపాల్ సీనియర్ నాయకులు హరిదాసు కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు, ఈరన్న పట్టణ కార్యదర్శి శామ్యూల్ మహిళా సమాఖ్య కార్యదర్శి కవిత సిపిఐ నాయకులు రఘువీర, రవి, శ్రీనివాసులు ఎస్ టి యు నాయకులు కృష్ణమూర్తి, రాధాకృష్ణ పాల్గొన్నారు

## డ్రోన్ కెమెరా తో పేకాట స్థావరాలపై నిఘా

**గుడిబండ, జూలై 12 ప్రభాతవార్త**

మండల పరిసర ప్రాంతాలలో పేకాట,జూదం అడు తారన్న అనుమాన స్థావరాలపై డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యేక నిఘా చేపట్టామని ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా జూదం ఆడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు.



డ్రోన్ కెమెరా తో ఫోటోలు తీస్తున్న దృశ్యం

# ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న డిడి ఖుష్బు కొఠారి

**అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహములో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు. 80 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని వసతి గృహములో వారి పిల్లలు సంతోషంగా వున్నారని, సిబ్బంది చాలా బాగా చూసు కుంటున్నారని సమయానికి అన్నీ వారికి అమరుస్తూ చక్కగా చదివిస్తారని అందు వల్లనే గడచిన పదవతరగతిలో యాభై మంది విద్యార్థినులకు గాను నలభై ఐదు మంది పాస్ అవడమే కాకుండా తొమ్మిది మందికి 500 పైన మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బుకొఠారి ముఖ్య అతిధిగా పాల్గొని మీ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని విద్యార్థినులకు చిన్న వయసులోనే పెళ్లి చేసి వారి భవిష్యత్ నాశనం చేయొద్దని సూచించారు. అనంతరం సుభాషిణి మాట్లాడి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థినిలకు ఆట వస్తువులు తన సొంత నిధులతో అందచేశారు. తల్లితండ్రులు అందరికి ఆటల పోటీలు నిర్వహించడం మరియు బహుమతులు అందచేశారు. అలాగే పదవ తరగతిలో ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించారు. తల్లిదండ్రులు అందరితో కలిసి భోజనం చేయడం జరిగింది.

# 12వ పీ.ఆర్.సీ కమిటీని నియమించాలి

**- ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి**

**- యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్**



మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త**

12 పి.ఆర్.సి కమిటీని నియమించాలని 30ఐఆర్‌ను ప్రకటించాలని పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలన్నిటిని వెంటనే చెల్లించాలని శనివారం ఉపాధ్యాయ భవనంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుని సుపరిపాలన ఉత్సవాలు జరుపుకుంటున్న వేల, ఉద్యోగ ఉపాధ్యా యులతో తూచా తప్పకుండా పనిచేయించుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులు, రిటైర్ అయిన వారికి రావలసిన 20వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ కమిషన్ వెంటనే ప్రకటించాలని, పి.ఆర్.సిని అమలు చేయడానికి కాల యాపన జరుగుతున్న వేళ వెంటనే 30ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, సహాధ్యక్షు రాలు సరళ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి, ప్రమీల, అర్జున్, సంజీవ్ కుమార్, శేఖర్, రాముడు, సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, రాజేంద్ర, రాజశేఖర్, గంగాధర్, సబ్ కమిటీ కన్వీనర్లు రామాంజనేయులు, సురేష్ బాబు, చిత్తప్ప, ఏపీ మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు, శివానంద, వివిధ మండలాల నాయకులు హాజరైనారు.

# ఏపీ లోనే ఆదర్శంగా ఈడిగ సంఘం సేవలు

*మొదటిపేజీ తరువాయి...*

తీసుకువచ్చి యువతకు పెద్దపీట వేశారు. ఆర్గనైజింగ్ కమిటీ అంతా యూత్ కావడంతో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. అధ్యక్షులుగా జి.ఆర్.గిరి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, గురు ప్రతాప్ గాంధీ, కార్యదర్శి వినయ్ కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి తిరుమలేష్ గౌడ్, కోశాధికారి రవీంద్ర గౌడ్, అడ్వర్టైజింగ్ సెక్రటరీ లక్ష్మీపతి బాధ్యతలు చేపట్టా క కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. హిందూపురం నియోజకవర్గంలోని దాదాపు 10 వేల మంది ఈడిగ కులస్తుల తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈడిగ కులస్తుల్లో ప్రతిభ ఉన్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా లేని విధంగా భారీ ఎత్తున నగదు ప్రోత్సహకాలు అందించేందుకు గత ఏడాది నుంచి బృహత్ ప్రణాళిక ను ప్రారంభించారు. గత ఏడాది టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 80 మంది విద్యార్థులకు రూ. 4.50 లక్షల రూపాయలను ప్రధానం చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. ఈ ఏడాది కూడా ఉత్తమ పరీక్ష ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈనెల 13న ఆర్య ఈడిగ భవన్ లో నగదు ప్రోత్సకాలందించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు ఈడిగ సామాజిక వర్గంలో అటు రాజకీయంగా కూడా రాణిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందుతున్నారు. సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ట్రస్ట్ చైర్మన్ గా పనిచేసిన రామకృష్ణప్ప అద్భుత రీతిలో దేవాలయం అభివృద్ధి చేసి కొత్త చరిత్ర సృష్టించారు. భక్తుల్లో, హిందూపురం ప్రజల్లో అయన ప్రశంసలు పొందారు. అదేవిధంగా సీనియర్ రాజకీయవేత్త ఆదిమూర్తి పురం రాజకీయాల్లో మచ్చలేని నేతగా పేరు పొందారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి దేవేంద్రప్ప కృషి చేయగా దశాబ్దం క్రితమే 32 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా జి ఆర్ హరినాథ్ గౌడ్ సేవలందించారు. ప్రస్తుతం 1 వార్డ్ కౌన్సిలర్ గా మల్లికార్జున గౌడ్, దేమకేతపల్లి సర్పంచ్ గా తిరుమలేష్ గౌడ్ కొనసాగుతున్నారు. అటు సేవా కార్యక్రమాలు, ఇటు రాజకీయాల్లో రాణిస్తూ ఇతర కులస్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారు ఈడిగ సామాజిక వర్గం.

# కల్లు డిపోలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

**అనంతపురం వైద్యం జులై 12 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని రాయల్ నగర్ లో ఉన్న కల్లు డిపో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి డిపోలో ఉన్న కల్లులో స్పాట్ టెస్ట్ ద్వారా క్లో రల్ హైడ్రేడ్ లేదని నిర్ధారించి మరేదైనా ఇతర రసాయన పదార్థాలు కలిపారని అనుమానంతో చిత్తూరు లాబరేటరీ కి పరీక్షలు నిమిత్తం పంపినట్లు అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



కల్లు డిపోలో తనఖీలు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ←

# బెట్టింగ్ యాప్ బెదిరింపులు వస్తే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయండి

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**శింగనమల, జులై 12 ప్రభాతవార్త**

బెట్టింగ్ యాప్ తరపున ఎవరికైనా బెదిరింపు కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారని తెలిపారు. యువత ఆందోళన చెందవద్దని, ప్రస్తుత కాలంలో ఎక్కువ డబ్బులు తక్కువ సమయంలో సంపాదించ వచ్చనే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ మాయలకు యువత ఆకర్షణకు గురి కావడం ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. బెట్టింగ్ యాప్ లలో చిక్కుకున్న యువత చివరికి లక్షల రూపాయలు పోగొట్టుకొని, తల్లిదండ్రులకు, కుటుంబానికి ఆర్థిక భారం వేస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యువత మానసిక ఒత్తిడికి గురిగాకుండా ధైర్యాన్ని పొందేలా మద్దత్తుగా తల్లిదండ్రులు ఉండాలని సూచించారు. అదే విధంగా ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పుడు అక్రమ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి, తిరిగి వసూలు చేయుటకు బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తే, వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కొంతమంది యువత బెదిరింపులకు భయపడి, ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని, ఇది చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా యువతకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. బెట్టింగ్ యాప్‌లకు దూరం అయి, చదువు, ఉద్యోగం, వ్యాపారంలో దృష్టి పెట్టాలి. ఆర్థిక సమస్య ఉంటే తల్లిదండ్రులకు లేదా పెద్దలకు చెప్పాలి. అనుమానాస్పద యాప్‌ల నుండి లోన్ తీసుకోకూడదు. బెదిరింపులు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ లేదా పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలి. ప్రభుత్వం తరపున ఇటువంటి యాప్‌లపై చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత తాత్కాలిక డబ్బు ఆశలో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఏ సమస్య వచ్చినా భయపడకుండా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు.

# చట్టాని చేతులలోకి తీసుకునే వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది : సిఐ వెంకటరమణ



నిందితున్ని అరెస్టు చూపుతున్న పోలీసులు

**బొమ్మనహాళ్ జూలై 12 ప్రభాతవార్త:**

బొమ్మనహాళ్ మండలం కొలగనహళ్లి పంచాయతీ పరిధిలో కొలగానహళ్లి గ్రామా నికి చెందిన అనంతరాజు మైలాపురం గ్రామానికి చెందిన ఒక మహిళతో పెట్టుకున్న వివాహేతర సంబంధం వలన మైలాపురం గ్రామంలో 7.7.25 తేదీన జరిగిన గొడవల్లో రెండు వర్గాలపై హత్యయత్నము కేసు లదర్యాప్తులో భాగంగా మొన్న దాడిలో పాల్గొన్న 21 మందిని అరెస్ట్ చేసి వారిని అందరినీ రాయదుర్గం కోర్టు లో హాజరు పరచడం అయినది.

అయితే ఈరోజు అనంతరాజు మీద దాడి చేసి గాయపరిచిన మైలాపురం కి సంబంధించిన మొదటి ముద్దాయి అయినా చింతకుంట విజయకుమార్ రెడ్డి, వయస్సు 33 సం,లు, తండ్రి చింతకుంట లోకేష్ రెడ్డి, మైలాపురం గ్రామము, బొమ్మనహాల్ మండలం అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తము రాయదుర్గం కోర్ట్ లో హాజరు పెట్టడం అయినది అని బొమ్మనహాల్ సబ్ ఇన్స్పెక్టర్ నబి రసూల్ తెలియజేశారు. మరియు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా ఇబ్బందులు వస్తె 100 నంబరికి ఫోన్ చేసి తెలపడం వల్ల వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మీకు సహాయం చేయడానికి ముందుకు వస్తారు. పోలీస్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా మనవిచేశారు.

# నేడు గ్రామ సచివాలయ ఏయన్‌యంలకు రీకౌన్సెలింగ్

**అనంతపురం వైద్యం జులై 12 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ గ్రామ సచివాలయాలలో ఏ.యన్.యం.లుగా పనిచేస్తున్న వారికి నేడు బదిలీ కౌన్సిలింగ్ ప్రక్రియను చేపడుతున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి ఒక ప్రకటనలో తెలిపారు గత 30 వ తేదీన జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తిరిగి వారికి రికౌన్సలింగ్ ఆదివారం ఆన్ లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి వారి సీనియారిటీ ప్రకారం స్థానాలను వారు కోరుకొను సచివాలయం లను కేటాయిస్తామని అమె తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న సచివాలయ ఏ యన్ యం లు ఆయా పరిధిలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో స్థానిక వైద్యుల తో పాటుగా ఆన్ లైన్ లో కౌన్సిలింగ్ కు తప్పక హాజరు కావాలని సూచించారు.

# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన



అతిథులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

*మొదటిపేజీ తరువాయి...*

ప్రాజెక్టుల స్థాపన కొరకు భూ సేకరణ పనులు జరుగుతున్నాయని




కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు సులభతరంగా ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఈ పరిశ్రమలలో ఉద్యోగాలకు ఎంపికై మంచి భవిష్యత్తు పొందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షిస్తూ నిరుద్యోగ యువతకు "ఆల్ ద బెస్ట్ " అని తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి.వీక్షిత్, మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం కలెక్టరేట్, జులై 12 ప్రభాతవార్త**



మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి "మీకోసం డాట్ ఏపి డాట్ జిఒవి డాట్ ఇన్" వెబ్‌సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**14వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

ఈ నెల 14వ తేదీ సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ధర్మవరంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...!

**అనుమతి లేని పర్మిట్ రూముల నిర్వహణ...!**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు...!**

**కథనం రాసిన పత్రిక పై అక్కసు వెళ్లగక్కిన ఎక్సైజ్ శాఖ అధికారిణి...!**

**ధర్మవరం,జూలై 12(ప్రభాతవార్త)**

ధర్మవరం ఎక్సైజ్ అధికారుల మామూళ్ల వ్యవహారంపై దినపత్రికల్లో కథనాలు రాయడంతో ధర్మవరం ఎక్సైజ్ అధికారానికి ఎక్కడలేని కోపం ముంచుకొచ్చింది. తనపై కథనాలు రాసిన పత్రికల పైన వాటి యాజమాన్యాల పైన నోరు పారేసుకోవడమే కాకుండా బూతు పురాణం కొనసాగించింది. ఇదే మేడం గారే గతంలో ధర్మవరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన వితంతుమహిళ పిల్లల జీవనాధారం కోసం మద్యం బాటిల్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటే స్టేషన్ కు మామూల్లు ఇవ్వలేదన్న నెపంతో ఆ వితంతు మహిళను ఏకంగా జుట్టు పట్టుకుని ఇంటి నుండి బయటకు లాక్కొచ్చి ఒంటిపై బట్టలను కూడా లాగి కొట్టి ఆ వితంతు మహిళ ఇంటిముందు అవమానించడంతో గ్రామస్తుల ముందు తన మానం పోయిందని అవమానంగా భావించి ఆత్మహత్యకు సైతం పాల్పడింది. ఈ సంఘటనలో నుండి బయట పడడానికి ఆ వితంతు మహిళ బంధువుకు బెల్ట్ షాపు పెట్టుకోవడానికి అనుమతి ఇస్తానని ఆశ చూపి ఆ కేసు లేకుండా మాఫీ చేసుకున్న ఘనత ఈ మేడం గారిది. తాజాగా పత్రికల్లో వచ్చిన కథనాలను ఉన్నతాధికారులు పరిశీలించి విచారణకు ఆదేశిస్తారన్న నెపంతో మద్యం షాపుల యజమానులను పిలిచి మీడియా ప్రతినిధులపై ఉసిగొల్పే ప్రయత్నం చేసింది. మద్యం షాప్ యజమానులు ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఎందుకని వారి వ్యాపారం వారు చూసుకునేందుకు మొగ్గుచూపుడంతో తిరిగి పత్రికల పైన మీడియా ప్రతినిధుల పైన తన అక్కసు వెళ్ళగక్కడం ప్రారంభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చలవిడిగా మద్యం షాపులకు అనుసంధానంగా అనుమతి లేని అనధికారిక పర్మిట్ రూములు నిర్వహణ జరుగుతుండగా చూసి చూడనట్టుగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏమి ఎరగనట్టు ఎటువంటి అవినీతి అక్రమాలు జరగలేదని మీడియా ప్రతినిధులపై చిందులు వేయడం ఎక్సైజ్ శాఖ అధికారిణి కి అలవాటుగా మారిపోయింది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు మీడియా ప్రతినిధులు ఫోన్ ద్వారా ప్రయత్నం చేయగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ శాఖ కమిషనర్ అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# అల్లాపలి పిఏసిఎస్ అధ్యక్షులుగా బొల్లం శివారెడ్డి

**ఓబుళదేవరచెరువు, జూలై 12, ప్రభాతవార్త**



బొల్లం శివారెడ్డి

అల్లాపల్లి పిఏసిఎస్(ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) అధ్యక్షులుగా ఓడిసి మండలం బోయపల్లి గ్రామానికి చెందిన టీడిపి సీనియర్ నాయకులు బొల్లం శివారెడ్డి నియమితులయ్యారు. అలాగే డైరక్టర్లుగా మద్దకవారిపల్లి బాలు, సున్నంపల్లి నారాయణప్పలను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా బొల్లం శివారెడ్డి శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కష్టపడ్డానన్నారు. నాసేవలను గుర్తించిన పార్టీ పెద్దలు అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షునిగా ఎంపిక చేసి నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. కష్టపడ్డవారికి పార్టీ గుర్తిస్తుందనడంలో తానే సాక్ష్యం అన్నారు. పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. అదే విధంగా సొసైటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అధికప్రాధాన్యత ఇస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానన్నారు. సింగిల్ విండో అధ్యక్షునిగా ఎంపికైన శివారెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియచేశారు.

# వైద్యుల వద్దకే మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సేవలు

**- ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావును ప్రశంసలతో ముంచెత్తిన సీనియర్ వైద్యులు**



వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న వైద్యులు

**అనంతపురం వైద్యం జులై 12 ప్రభాతవార్త**

వైద్యుల వద్దకు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సేవలను తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేశారని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావును పలువురు సీనియర్ వైద్యులు ప్రశంసలతో ముంచెత్తారు.గతంలోఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్లో సీనియర్ డాక్టర్లు జూనియర్ డాక్టర్లు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి విజయవాడ లోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి వెళ్లి అక్కడ ఉన్న ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. కానీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు వినూత్న ఆలోచనతో డాక్టర్ల వద్దకే వైద్య సేవలు అనే నినాదంతో ప్రతి జిల్లాలోని మెడికల్ కళాశాలలో రెండు రోజులపాటు ఆ జిల్లాలో ఉన్న వైద్యులందరికీ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం నిజంగా అభినందనీయమని సీనియర్ డాక్టర్లు కొనియాడారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా దగ్గరుండి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కు అన్ని ఏర్పాట్లను చేశారు. ఎన్ ఎంసీ సమావేశ మందిరంలో డాక్టర్లకు రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని కల్పించారు. రేపు కూడా మిగిలిన డాక్టర్ రిజిస్ట్రేషన్ చేయించుకోబోతున్నారు. మెడికల్ కౌన్సిల్లో ఇలాంటి విప్లవాత్మక మార్పులతో మంచి నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ను పటిష్ట పరచబోతున్నట్లు డాక్టర్ శ్రీహరి రావు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివిధ రకాల నిరంతర వైద్య విద్య సదస్సులలో పాల్గొనడం ద్వారా 30 క్రెడిట్ అవర్స్ ను సాధించాలని తెలిపారు. అర్హత లేని డాక్టర్లను రిజిస్ట్రేషన్ చేసే అవకాశం లేదని, విలువలతో కూడినటువంటి వైద్యము అందించని డాక్టర్లపై చర్యలు ఉంటాయని, ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారికి జీవితాలను ప్రసాదించాలని కోరారు. మెడికల్ కళాశాలలో మంచి ఏర్పాట్లు చేసిన ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ ఆత్మరామ్ లను డాక్టర్ శ్రీహరిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం,సీనియర్ డాక్టర్లు డాక్టర్ హేమలత, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ గుండెల స్వర్ణలత, డాక్టర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్ మనోరంజన్ రెడ్డి,డాక్టర్ గాలేటి చంద్ర శేఖర్, డాక్టర్ వినీల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ. కి వైసీపీ నాయకుల ఫిర్యాదు



సిఐ కి వినతి పత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు

**బుక్కరాయసముద్రం జూలై 12 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఈ నెల 9న రాత్రి సమయంలో వైఎస్సార్సీపీ కార్యకర్తల పై టిడిపి వారు దాడిచేసి గాయ పరచిన విషయం తెలిసిందే,దాడిలో గాయపడిన వారు ప్రస్తుతం అనం తపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఘర్షన జరిగిన సమ యంలో గొడవలకు సంబందం లేని వైసీపీ కార్యకర్తల పైన కేసులు నమోదు చేశారని తెలిసింది.పోలీసు అదికారులు విచారణచేపట్టి గొడవకు సంబందం లేని వారిని తొలగించాలని సిఐ పుల్లయ్య కు వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్,చెదుళ్ళ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, బయపరెడ్డి,దయ్యాలకుంటపల్లి మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య,బుల్లే రాజా, శేషానందరెడ్డి,కాల్వ నారాయణ స్వామి,రాజారెడ్డి,చిన్నపరెడ్డి,బండి పుల్లయ్య, వడ్డే లక్ష్మినారాయణ, మబ్బాషా, సాకే అంజి,అనీల్‌కుమార్‌రెడ్డి,టిప్పు సుల్తాన్, భాస్కర్, రవి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేరు ఉద్యోగి మృతి

**బుక్కరాయసముద్రం జూలై 12 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలాజీ

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని రెడ్డిపల్లి గ్రామ సమీ పంలో అనంతపురం–తాడిపత్రి రహదారిలో జరిగిన రోడ్డు ప్రమా దంలో సాఫ్‌వేరు ఉద్యోగి కడవ బాలాజీ(25) అనే యువకుడు శనివారం మృతిచెందాడు.స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు కడవ బాలాజీ తాడిపత్రి నివాసి ఇతను బెంగుళూరులో ఓ ప్రవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేరు గా విధులు నిర్వహిస్తూన్నడు.శనివారం బెంగుళూరునుండి తాడిపత్రికి ద్విచక్ర వాహనం ఎపి 39 ఎస్ 4625 గల వాహనం మీద వస్తుండగా రెడ్డిపల్లి సమీపంలో బైక్ అదుపు తప్ప డివైడర్ లో ఉన్న చెట్టును డీ కొనడంతో బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

# నేడు అనంతలో ఆర్.డి.టి సేవలు సామాజిక ఆవశ్యకత చర్చా సదస్సు

**అనంతపురం, జూలై 12 ప్రభాతవార్త బ్యూరో**

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సేవలు సామాజిక ఆవశ్యకత అనే అంశంపై ఈనెల 13వ తేదీన ఆదివారం ఉదయం 9.30గం.లకు స్థానిక ఆదిమూర్తినగర్‌లోని ఉపాధ్యాయ భవన్‌లో చర్చ సదస్సును నిర్వహించ నున్నారు. ఈ సదస్సుకు అనంతపురం జిల్లాలోని మేధావులు, సాహితీ వేత్తలు, సాహితి ప్రియులు, కవులు, కళాకారులు, ఆర్డిటి అభిమానులు, సానుభూతి పరులందరూ తప్పక హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ చర్చ సదస్సులో విద్య, వైద్యంలో అనంతకు బాసట, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు చేయూతలో ఆర్.డి.టి పాత్ర అను అంశంపై ప్రముఖ కవి శాంతి నారాయణ, ఆర్.డి.టి నిధుల సమీకరణ, వినియోగం, సేవలు, ఎఫ్ సి ఆర్ ఏ ఆవశ్యకత, కార్యాచరణ ప్రణాళిక గురించి వెంకీ రెడ్డి రెడ్డప్ప రెడ్డి,ఆర్.డి.టి ఎకాలజీ సేవలు, ప్రాముఖ్యత గురించి ఉప్పరపాటి వెంకటేశులు సదస్సులో మాట్లాడుతారని నిర్వాహకులు తెలియజేశారు. ఆర్.డి.టి క్రీడలు విస్తరణ, అంతర్జాతీయ ప్రాముఖ్యత, అనంతవసరం అను అంశంపై వాహబ్ ఖాన్,ఆర్.డి.టి మహిళాభ్యుదయం విశేష ప్రగతి, సామాజిక మార్పు, అని అంశంపై హనుమంత రాయుడు, తదితరులు వివిధ అంశాలపై సదస్సులో మాట్లాడుతున్నారు. సదస్సుకు హాజరైన వారు ప్రతివారు 5 నుండి 10 నిముషాల లోపు తమ అమూల్యమైన అభిప్రాయాన్ని వెల్లడించాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఆర్.డి.టికి ఎఫ్ సి.ఆర్.ఏ పునరుద్ధరణ అనంత జిల్లాకు జీవన్మరణ సమస్యగా గుర్తించి ఆర్డిటి అభిమానులు, సానుభూతిపరులు ఈ సదస్సును విజయవంతం చేయాలని ప్రముఖ కవి శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

04ATP13_04ATP13.qxd 12-07-2025 PM 10:28 Page 1



# త్వరలో రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ అమౌంట్ జమ

- వృద్ధాప్య పింఛన్ హౌసింగ్ తదితర సమస్యలను పై ఎమ్మెల్యే కి ఫిర్యాదు
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి


ఇంటింటికి వెళ్లి సుపరిపాలనపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాజీమంత్రి దృశ్యం


ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చిన ప్రజలు అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే

**కొత్తచెరువు: జూలై 12 ప్రభాతవార్త.**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. కొత్తచెరువు మండల పరిధిలోని కేసాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు క్రమం ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెదేపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మాజీ మంత్రికి ఘన స్వాగతం పలుకారు అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజా పాలన పైన ప్రజల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా. స్పందించిన ఆమె తక్షణమే అధికారులను రప్పించి త్రాగు నీటి సమస్యను తీర్చడం తో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ కూటమి విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ . ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అంతే కాకుండా మరి కొంతమంది ఇంటి సమస్యలను కూడా తీసుకొచ్చారని వీటన్నిటిని త్వరలోనే పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి సాలక్క గారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, తెలుగుమహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల యూత్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ చౌదరి, కో క్లస్టర్ ఇంచార్జ్ సాయి కుమార్, ఎస్సీ సెల్ నాయకులు శంకర, సర్ఫుద్దీన్ డీలర్ శివ, కొత్తకోట నవీన్ స్థానిక నాయకులు యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంత వెంకటరామిరెడ్డి వయసు మీద పడి అభివృద్ధి కనపడటం లేదు

-21వ డివిజన్ మున్నానగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం -పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, జులై 12 ప్రభాతవార్త**
మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వయసు మీద పడి నగరాభివృద్ధి జరగలేదు అంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. శనివారం నగరంలోని 21 డివిజన్ మున్నానగర్‌లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ ఎమ్మెల్యే ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అలాగే నగరంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే 118 కోట్ల రూపాయలతో నగరంలో పెద్దఎత్తున అభివృద్ధి చేశామని, అవి ఎక్కడెక్కడ చేశామన్నది కూడా వివరించామని అయితే అనంత వెంకటరామిరెడ్డికి అది కనిపించడం లేదన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో డంపింగ్‌యార్డ్ తరలించకపోతే పోటీ చేయనని చెప్పి అధికారకాంక్షతో ఆయన అనుభవం వున్న వయసుగల నామీద పోటీ చేసి దారుణంగా పరాభం చూశారన్నారు. ఆ ఈర్ష తోనే మొదటి నుంచి విమర్శలు చేస్తున్నారన్నారు. రుద్రంపేట మార్గంలో వైసిపి హయాంలో 100కు పైగా ప్రమాదాలు జరిగాయని, అయితే ఒక్కరోజు కూడా వాటి గురించి పట్టించుకోలేదన్నారు. రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో కనీసం తట్టెడు మట్టి కూడా వేయాలన్న ఆలోచన లేదన్నారు. నేను వచ్చిన తర్వాతనే ఈ రోడ్లన్నీ పూర్తి చేశామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 350 కోట్ల రూపాయలు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం మంజూరు అయితే అవి తానే తెచ్చినట్టుగా ఆ పనులన్నీ తానే చూసినట్టుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఏడాది కాలంలో అనంతపురం నగరంతో పాటు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగినా తాము ఎక్కడ చెప్పుకోవడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి 18 వేల క్యూసెక్కులు వున్న నీటి ప్రవాహాన్ని 3600 క్యూసెక్కులకు పెంచారన్నారు. ఈ విషయం గురించి కూడా చెప్పుకోవడం లేదన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో కనీసం ఒక్క పరిశ్రమైనా తెచ్చారా, ఒక ఉద్యోగమైనా ఇచ్చారా అంటూ నిలదీశారు. 11 సీట్లకు పరిమితం చేసినా వైసిపి నాయకుల్లో మార్పు రాలేదని ప్రజల్లోకి వెళితే వారే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకె లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, మాజీ కార్పోరేటర్ బల్లా పల్లవి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపలహరి, మల్లి కార్పోరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు శ్రీదేవి, బండి కాశీ విశ్వనాథ్, రూపానగుడి రవి రాయల్, వద్దే భవాని, ఇమ్రాన్, కృష్ణం రఘు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను నడిపే క్రమంలో ఏ పార్టీ వారైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు

- కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి లేదు
- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్, మాజీ మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కందికుంట


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జులై 12 ప్రభావార్త**
వ్యవస్థలు నడిపే క్రమంలో ఏ పార్టీ వారైనా తప్పు చేస్తే శిక్ష తప్పదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. రఫారఫా చేసేయండి చీకట్లో కనుసైగ చేస్తే జరిగిపోవాలని మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసులకు తాము భయపడమని వైసిపి నాయకులు చెబుతున్నారని, వైసిపి నాయకులను భయపెట్టాలన్న ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వం అంటే వ్యవస్థలను నడపడమని, వైసిపి నాయకులు లాగా వ్యవస్థలను కూల్చడం కాదన్నారు. ప్రభుత్వం వ్యవస్థలను నడిపే క్రమంలో ఎవరు తప్పు చేసినా శిక్షించడం వారిని అదుపు చేయడం ప్రభుత్వం పని అన్నారు. వైసిపి నాయకులు నమ్ముకున్న సిద్దాంతం ఇదే అని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరు చేసిన అరాచకాలకు 151 సీట్లు మీకు 11 సీట్లకు బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మొదటి ఏడాదిలోనే 90 శాతం అమలు చేశామన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అమలుపై వైసిపి నాయకులు ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలని వైసిపి నాయకులకు హితవు పలికారు. తాము ప్రజల్లోకి మంచి చేయాలని వెళ్తున్నామని, టిడిపికి వస్తున్న ఆదరణ చూడలేక వైసిపి నాయకుల గుండెల్లో భయం మొదలైందన్నారు. మత విద్వేశాలు రెచ్చగొట్టడం, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడం, మనుషలను ఓటర్లుగా చూసే మనస్తత్వం వైఎస్ కుటుంబానిది అన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న ఆలోచనతో చంద్రబాబు ముందుకు పోతుంటే సైకో జగన్ ఆ పార్టీ నాయకులకు నచ్చక వైసిపి కోవర్టులతో ఆర్‌బిఐకి తప్పుడు మెయిల్స్ పెట్టించి, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నట్లు ధ్వజమెత్తారు. గత వైసిపి పాలనలో జగన్ చేసిన అరాచకాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# సుపరిపాలనతోనే సుభిక్షం సాధ్యం -ఎమ్మెల్యే కాలువ




ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కలవ, మురడిలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనపై ప్రజలకు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కాలవ

**డి.హిరెహాళ్ జూలై 12 ప్రభాతవార్త**
రాష్ట్రంలో నేడు సీఎం చంద్రబాబునాయుడు అందిస్తున్న సుపరిపాలనతో రాష్ట్రం సుభిక్షంగా పయనిస్తోందని ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం డి. హిరెహాళ్ మండలం మురిడి గ్రామంలో మండల కన్వీనర్ పార్టీలు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి, తెదేపా శ్రేణులతో కలిసి సుపరిపాలన తో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యే కాలవ ప్రసిద్ధి చెందిన మురిడి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ మాజీ ధర్మకర్త, తెదేపా నాయకుడు పెద్దమడి వెంకటరెడ్డి తో కలిసి అర్చకులు రామాంజనేయులు పవన్ కుమార్ సమక్షంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని గత ప్రభుత్వంలో జరిగిన దౌర్జన్యాలు, కక్షలు, కార్పన్యాలతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలకు తమ ప్రభుత్వం ప్రశాంత జీవనం కల్పించిందని కాలవ వివరించారు. నేడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు పాలనలో ముందుకు సాగుతోందని ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ లబ్ధిదారులకు అందజేస్తూ సుభిక్ష పాలన సాగిస్తోందని ఆయన ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆయన వివరిస్తూ ప్రజలకు సుపరి పాలన తదితర అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంస్థల శ్రేణులు పాల్గొన్నారు.

# దమ్ము, ధైర్యం ఉంటే ప్రజల్లోకి రండి

వైసిపి నాయకులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు చాలెంజ్


ఇంటింటికి వెళ్లి సుపరిపాలన పై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కాలువ

**రాయదుర్గం జూలై 12 ప్రభాతవార్త**
ఐదేళ్ల అరాచక పాలనతో వేలాది కుటుంబాలను వీధుల పాలుచేసి, వేలకోట్లు అక్రమ సొమ్ము దోచుకున్న వైసిపి నాయకులు దమ్ము, ధైర్యం ఉంటే ప్రజల్లోకి రావాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు చాలెంజ్ విసిరారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన రాయదుర్గం పట్టణంలోని 5వ వార్డులో పర్యటించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఆగిపోయిన అభివృద్ధిని పట్టాలెక్కించి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మంచి పాలనను అందిస్తున్నారన్న కృతజ్ఞతా భావం ప్రజల్లో కనిపిస్తోందన్నారు.ఇలాంటి మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడానికి "చంద్రబాబు మేనిఫెస్టో" పై ప్రజల్లోకి వెళ్తామని వైకాపా పేర్కొనడం వారి దగాకోరు తనానికి నిదర్శనమని ఆగ్రహించారు. ఐదేళ్ల ప్రజల పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా, అత్యంత అమానుషంగా ప్రవర్తిస్తూ ఓ నియంత పాలనను మరిపించిన చరిత్ర మీదని మండిపడ్డారు. ప్రజల సొమ్మును అక్రమంగా దోచేసి వేలకోట్లు సొమ్ము చేసుకున్న ఓ దుర్మార్గుడి కింద పనిచేస్తున్నందుకు వైసిపి నేతలు సిగ్గుపడాలన్నారు.ఓ చేతకాని చవట, దద్దమ్మ చేతిలో పాలన పెడితే ప్రజలకు ఎంత దౌర్భాగ్యాన్ని కలిగిస్తాడో... జగన్ పాలన అందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. ఐదేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి నేడు ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకుని వెళ్తారని ప్రశ్నించారు. వైకాపా పాలకుల బాధితులు వేలాది మంది ఉన్నారని, ప్రజల్లోకి వెళ్తే వారే ఈ స్వార్థపరుల చొక్కా పట్టుకుని నిలేస్తారన్నారు. పదుల సంఖ్యలో సిబిఐ, ఈడీ కేసులు, దోచుకున్న వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదన. వీటి గురించే గర్వంగా చెప్పుకుంటారా..? అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కడ్డిపూడి మహబూబ్ బాషా,టి. హనుమంతు బండి చిన్న, పూజారి శివ, ఇనాయత్,బుదురు తిప్పెస్వామి, డబ్బిడి శివ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి ఓటేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయం ఎమ్మెల్యే సురేంద్రబాబు

తిమ్మసముద్రం ప్రాంతంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పిస్తాం ఎమ్మెల్యే

బిఎస్సి నర్సింగ్ విద్యార్థిని చదువుకు 25 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే


పొలంలో మెట్లగుంటకలు తోలుతున్న ఎమ్మెల్యే


బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని కి 25 వేల రూపాయలు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం రూరల్ జూలై 12 ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వందశాతం ప్రభుత్వ పథకాలు అమలు పై ప్రజలకు గడపగడపకు వెళ్లి అందయాలేదా అని రాబోయేరోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరిచేల కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శనివారం రోజున కళ్యాణదుర్గం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. మండల పరిధిలోని ఎమ్ కొండాపురం గ్రామానికి వెళ్తుండగా రోడ్డు పక్కన వేరుశెనగ పంటలలో కూలీలు కలప తీస్తుండగా వారి దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్ కొండాపురం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మండల పార్టీ నాయకులు అన్ని శాఖల అధికారులతో కలిసి పాల్గొనగా మహిళలు గ్రామస్తులు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ స్థానిక మహిళల అభ్యర్థన మేరకు తిమ్మసముద్రం ప్రాంతంలోని ఏపీఐఐసీ భూముల్లో కుటీర పరిశ్రమలు అయినా పేపర్ ప్లేట్లు తయారీ గ్లాసులు తయారీ పరిశ్రమలు తీసుకువచ్చి మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి వెంకటంపల్లి గ్రామంలో బిఎస్సి నర్సింగ్ చదువు కోసం విద్యార్థినికి కళాశాల యజమన్యాతో మాట్లాడి తన సొంత నిధుల 25వేల రూపాయలు ఆర్థిక సాయం విద్యార్థిని చదువుకు కోసం సాయం అందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు. ముందుగా ఎమ్మెల్యేని గజమాలలతో స్వాగతం పలికిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ధనుంజయ నాయక్ మరియు గ్రామస్తులు గ్రామంలోని ప్రజలు గ్రామానికి రహదారి వేయించాలని ఎమ్మెల్యేకి విన్నపించగా తప్పకుండా వేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మండల పరిధిలోని ముద్దినాయనపల్లి, కాపర్లపల్లి, ఎస్సీ కాలనీ, కాపర్లపల్లి, పి టి ఆర్ పల్లి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరుల స్మశాన వాటిక కొందరు ఆక్రమించుకున్నారని అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే కి విన్నపించగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్రమణాల తొలగించి స్మశాన వాటికకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ భేదాలకు అతీతంగా సంక్షేమం అందిస్తాం...!



మొదటిపేజీ తరువాయి... జనసేననాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందిరా నగర్ లో ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ పెట్టె పట్టుకుని చొక్కాను ఇస్త్రీ చేసిన దృశ్యం ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. తనకు చిన్నతనంలో తన బట్టలు ఉతికి, తనే ఇస్త్రీ చేసుకునేవాడినని... తను కింది నుంచి వచ్చిన విషయం ఎప్పటికీ మర్చిపోనని " అంటూ ఆయన చిరునవ్వుతో స్థానికులకు తెలిపారు.ఈ పాదయాత్రలో భాగంగా పలువురుస్థానికులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఇంటి పట్టా ఉన్నా ఇల్లు లభించకపోవడం, మురికి కాలువల సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, జనావాసాల్లో జంగిల్ క్లియరెన్స్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై ప్రజలు వినతి పత్రాలు అందించారు. నిరుద్యోగుల కోసం మంత్రి త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే టిడ్కో ఇళ్ల ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గాంధీనగర్ లో రైల్వే లైన్ పక్కనున్న ఇంటి స్థలాలకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాన్ని పరిశీలించి తగిన ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో తల్లికి వందనం చాలా మందికి అందకపోవడం పై స్పందించి ప్రతి అర్హుడికి సంక్షేమం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. చేనేతల అభివృద్ధి కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తన జీవితాన్ని అర్పించిన విప్లవ నాయకుడు కామ్రేడ్ వెంగమానాయుడు


వెంగమనాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త బ్యూరో**
భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తన జీవితాన్ని అర్పించిన విప్లవనాయకుడు కామ్రేడ్ వెంగమానాయుడు 28వ వర్ధంతిసభ అనంతపురం సీపీఐజిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి ఎన్.శ్రీరాముల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జునలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముందుగా దివంగ నేత వెంగమానాయుడు చిత్రపదానికి పూలమాలలు వేసి వందలాదిమంది సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. వెంగమనాయుడు ఒక వ్యక్తి కాదు – ఒక ఉద్యమం. ఓ మనిషి కాదు – ఓ మార్గదర్శి. భూస్వామ్యాలకు భయపడని ధైర్యవంతుడు పార్టీపై అపారమైన విశ్వాసం, పేదల కోసం అంతులేని త్యాగశీలుడన్నారు. పార్టీ నిషేధ కాలంలో తన ఇంటిని పార్టీకి ఆశ్రయంగా మార్చారని క్యాడర్ అంటే ఏమిటి..? కమ్యూనిస్టు నాయకుడు అంటే ఎవరు..?" అనే నిర్వచనానికి వెంగమానాయుడు ఒక్కరన్నారు. ఆయన జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కాలంలోభూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. 1977లో తుపాకులతో హత్యాయత్నం జరిగినా వెనక్కి తగ్గలేదన్నారు. కానీ ఆయన ఆలోచనలు, స్ఫూర్తి, విప్లవ మార్గం మాత్రం మట్టిలో కలవలేదని ఇప్పటికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. వెంగమా నాయుడ జీవితం ప్రతి కార్యకర్తకు నిత్యాధ్యయన గ్రంథంగా మిగిలి పోయిందని ప్రజల కోసం అతనిలా పోరాడాలని సిపిఐ నాయకత్వానికి పిలుపునిచ్చారు. సిపిఐ సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, కామ్రేడ్ వెంగమానాయుడు కుమారుడు పి. అజయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, బి.కేశవరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.పద్మావతి, సి.లింగమయ్య, బి.రమణలు తదితరులు మాట్లాడారు.

# కామ్రేడ్ వెంగమనాయుడు పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయి

- వెంగమనాయుడు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదానం


అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త బ్యూరో**
రైతు కుటుంబంలో పుట్టి.. రైతుల కోసం అనేక పోరాటాలుచేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ వెంగమనాయుడు అని పూర్వపు ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. వెంగమనాయుడు వర్ధంతి సందర్భంగా వారు ప్రభుత్వాసుపత్రివద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ వెంగమ నాయుడు చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోగులు, వారిసంరక్షకులకు అన్నదానం చేశారు. వెంగమ నాయుడుతో తమకున్న అనుబంధాన్ని పూర్వపు ఏఐఎస్ఎఫ్ నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంగమనాయుడు పెద్దగా చదువుకోకపోయినప్పటికీ..రైతుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ జిల్లాకు తాగు, సాగునీరు తీసుకురావడంలో ఇప్పుడు ఎవరెవరో పేర్లు చెబుతున్నారని..కానీ వాస్తవంగా ఇందులో వెంగమనాయుడు కృషి చాలా ఉందన్నారు. 1997లో అల్లరిమూకల చేతుల్లో ఆయన హత్యకు గురికావడం చాలా బాధాకరమన్నారు. ఆయన జీవితమంతా కమ్యూనిస్టుగా నిరాడంబరంగా జీవించారన్నారు. ఆయన స్ఫూర్తితోనే మేమంతా ముందుకు సాగామని వారు గుర్తు చేసుకున్నారు. వెంగమనాయుడు ఆశయాలు, పోరాటాలు నేటి తరానికి ఆదర్శంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వి.కె.రంగారెడ్డి, ఎస్.తిరుపతయ్య, సూరి, వై.మధుసూదన్ రెడ్డి, పి. నాగరాజు, బి.రామ్మోహన్, శంకర్ రెడ్డి, రిటైర్డ్ డిఇ రమణ, జగదీష్, కామ్రేడ్ వెంగమనాయుడు గారి కుమారుడు అజయ్, న్యాయవాద సోదరులు హరినాథ్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాత్రికేయ సోదరులు తలారి రామాంజనేయులు, రేవతి రామాంజనేయులు, మిత్రులు చంద్రమోహన్ రెడ్డి, వీరయ్య, అల్లాబకష్, సరిపుటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.